A-000217

Vol. XII
No. 1

lovember, 1970.
(Thursday)
ɔth Agrahayan 1892 S. E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES. |
|---|---|
| Member Sworn | 1 |
| Condolence Motion. | |
| *re:* Demise of Sri Madapati Hanumantha Rao, former Chairman of Andhra Pradesh Legislative Council. | 1 |

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hydrabad at M/s the Nellore Printers Association Nellore.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

First day of the Fifth Session of the
Andhra Predesh Legislative Assembly.

---

### ANDHRA PREDESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 26th November, 1970.

The House met at Four of the Clock.
(Mr. Deputy Speaker in the Chair)

Swearing in of Members

Sri M. S. Sanjeeva Rao (Ramachandrapuram)

Condolence Motion Re: Demise of Sri Madapati Hanumantha Rao
Former Chairman of Andhra Pradesh Legislative Council

---

Mr. DEPUTY SPEAKER : I regret to inform the House of the demise of Sri Madapati Hanumantha Rao, former Chairman of the Legislative Council. I now request the Leader of the House to move the condolence Motion.

Sri K. BRAHMANANDA REDDY, (Chief Minister) Sir, I beg to move: "This House places on record its deep sense of sorrow at the demise of Sri Madapati Hanumantha Rao, former Chairman of the Andhra Predesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Deputy Speaker :- Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, పెద్దలు, పూజ్యులు 'ఆంధ్ర పితామహ' మాడపాటి హనుమంతరావు పంతులుగారు యీ నెల పదకొండవ తేదీ రాత్రి స్వర్గస్థులైన సంగతి మీకు తెలుసు. వారి అస్తమయంతో ఒక మహోన్నత అధ్యాయం ముగిసిందని చెప్పవలసివస్తుంది. హనుమంతరావు పంతులుగారి జీవిత విశేషాలు మన సభలో అందరికీ బాగా తెలుసునని అనుకొంటున్నాను. మరీ చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకొని, చక్కని విద్యాభ్యాసంచేసి, పట్టభద్రులై యిక్కడ లాయరుపని, వగైరాలుచేస్తూ, చిన్నవయస్సు నుండి, అప్పటి హైదరాబాదు రాష్ట్రంలో వున్నటువంటి ప్రజలయొక్క స్థితిగతులు కనుక్కొని, వారి హక్కులను సంరక్షించడానికి రాష్ట్రవ్యాపితంగా ఉద్యమాలు నెలకొల్పి, రాష్ట్ర ప్రజలలో ఒక సంచలనాన్ని తీసుకువచ్చి అనేక రకాలుగా - ప్రజలలో విద్యావ్యాప్తికైతేనేమి, లైబ్రరీల

స్థాపనకై తేనేమి ఎక్కువ కృషిచేసి, 'ఆంధ్ర జనసంఘం' వంటి సంఘాలను స్థాపించి, 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' వంటి ముఖ్యమైన సంస్థల స్థాపకులుగా వుండి, అమోఘమైన ప్రజాసేవ చేసిన పెద్దలు అని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఎంతో నిరాడంబరంగా వుండడమేగాక, వారితో మాట్లాడినప్పుడు ఆకర్షింపబడిన యువకులు హైదరాబాదు రాష్ట్రంలో వందలు, వేలమంది వున్నారు.

అధ్యక్షా, సోషల్ రిఫార్మర్‌గాగాని, ఎడ్యుకేషనిస్టుగాగాని వారు స్థాపించినటువంటి సంస్థలు అనేకం; యీరోజు అవి ఎంతో వృద్ధిలోకివచ్చి ఎంతోమంది మన బాలబాలికలకు వుపయోగపడుతున్న సంగతి మీ అందరికీకూడా విదితమే. వారు ఇదేగాకుండా, అనేక భాషలువారికి బాగా తెలుసు; తెలుగైతేనేమి, మరాఠీ అయితేనేమి, ఇంగ్లీషు అయితేనేమి, పర్షియన్ అయితేనేమి, ఉరుదూ అయితేనేమి, యీ భాషలన్నీ అధ్యయనంచేసి, తదుపరి వారు ఒక రచయితగాకూడా పేరుగన్న పెద్దలు. మాలో కొందరికి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత, వారితో సన్నిహితమైన సంబంధంకలిగే అవకాశం దొరికినది. ఎన్ని వాదోపవాదాలు దేశంలో వున్నప్పటికీకూడా, వారిపట్ల తెలుగుజాతిలో ఒక పెద్ద అభిమానము, ప్రేమతప్ప యింకొకవిధమైన అభిప్రాయం ఎవరికీకూడా లేదని చెప్పవచ్చు. అధ్యక్షా, మీకు తెలియనిదికాదు, 1955వ సంవత్సరంలోనే డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు వారికి 'పద్మభూషణ్' బిరుదునివ్వడం జరిగింది. అట్లాగే 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు 'డాక్టర్ ఆఫ్ లిటరేచర్' అనే డిగ్రీని, ఆనరరీ డిగ్రీని వారికి యిచ్చి ఉస్మానియా విశ్వవిద్యాలయమునే గౌరవించుకున్నారని నేను మనవి జేస్తున్నాను.

ముఖ్యంగా, మనకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడినతరువాత ప్రప్రథమంగా మనం ఎవరిని అధ్యక్షులుగా ఎన్నుకొనవలయునని అనుకున్నప్పుడు, పూజ్యులు, పెద్దలు మాడపాటి హనుమంతరావు పంతులుగారిని తెలుగుజాతి గౌరవించితీరాలి అనే టటువంటి ఉద్దేశము సర్వత్రా, ప్రతి ఒక్కరిలోనూ, వుండడంవలన వారిని మనం ఏకగ్రీవంగా ఎన్నుకొనడమే గాకుండా. వారు ఆరు సంవత్సరాల కాలంపాటు, 1964 వరకూ కూడా చాలా నేర్పరితనముతో, సభ్యులందరికి ఆమోదకరంగా శాసన మండలి సమావేశాలు జరిపిన సంగతి మీకు మనవి జేస్తున్నాను.

వారు ఆ పదవినుంచి తొలగినప్పుడు శాసనమండలివారు అన్ని పక్షాలతరపు నుంచీకూడా వారు ఆ సభా కార్యక్రమాలను నడిపించిన తీరును గురించి ప్రశంసించడంకూడా మనందరికీ తెలుసు. మొన్న 11వ తేదీ రాత్రి నాకు వారి కుమారుని దగ్గర నుంచి కబురు వచ్చింది. నేను వెళ్ళాను, ఇంకా అనేకమంది పెద్దలు, యితర మంత్రులుకూడా అక్కడకువెళ్ళి వారి భౌతిక దేహానికి నమస్కారాలు చేయడం జరిగింది. మొత్తంపైన, అమోఘమైన సేవచేసి అందరి ప్రజలయొక్క విశ్వాసమే కాకుండా అభిమానాన్ని, ప్రేమనూ సంపాదించుకున్న మహనీయులు, పూజ్యులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు. ఒక విధంగా చూస్తే వారిది నిండు జీవితమే. ఒక విధంగా, వారు చనిపోయినందువల్ల విచారపడవలసినదేమీ లేదు. ఒక్కటే కాదు, అనేక రంగాలలో, సోషల్‌గా, పొలిటికల్‌గా, ఎడ్యుకేషనల్‌గా ఒక జాతిలో

జాగృతిని తీసుకువచ్చి అభ్యుదయానికి పునాదులు వేయడమే కాకుండా అందులో ఒక నిర్దుష్టమైన పాత్రవహించి సేవచేసిన పెద్దలు మనలో లేకపోవడం ఒకవిధంగా విచారకరమే కానీ ఆయనది నిండుజీవితం. వారి జీవితంలో యింక కొరగలిగిందేమీ లేదని చెప్పవచ్చు. ఆయనకు ఒక కుమారుడు, సుకుమార్ వున్నారు. వారు మన సమాచారశాఖలో ఉద్యోగం చేస్తున్నారు. ఈ జాతిలో తెలుగు భాషయందు ఒక అభిమానాన్ని సంపాదించడమే కాకుండా. దానిని పెంపొందించడానికి వారు చేసిన కృషి చాలా గొప్పదని నేను సభవారికి మనవి చేస్తున్నాను. మనం వారికి శ్రద్ధాంజలి ఘటించేటప్పుడు వారు చెప్పినదారిన మనం నడుచుకొకలిగిన శక్తి మనకు వున్నట్లయితే ఆంధ్రప్రదేశకూ, తెలుగుజాతికి మొత్తంగా ఎంతో గౌరవప్రదంగా వుంటుందని నేను మనవి చేస్తున్నాను. వారు హైదరాబాదు కాంగ్రెసు స్థాపకులలో ఒకరు మాత్రమే కాకుండా, అసలు తెలుగుజాతియొక్క ఐక్యానికి, విశాలాంధ్ర నిర్మాణానికి కూడా పెద్ద కృషి చేసినటువంటి మహనీయులు, పూజ్యులు. వారిని తలచుకున్నప్పుడల్లా మన జాతియొక్క ఐక్యత. మన జాతియొక్క పురోభివృద్ధి. మనందరి కామన్ డెస్టినీకోసం వారు చూపించిన దారిన నడచి, పోరాడి, అభ్యుదయానికి పాటుపడాలనే కోరిక బలంగా మనకు వుండగలదని నేను ఆశిస్తున్నాను. వారి సహచరులు ఎందరో పెద్దలు చనిపోయారు. ఇటీవలనే వారితో ఎంతో సన్నిహితంగా వుండే కొండా వెంకట రంగారెడ్డిగారుకూడా చనిపోవడం చూచాము. మాడపాటి హనుమంతరావుగారూ, కొండా వెంకటరంగారెడ్డిగారూ మాట్లాడుకునేది చూస్తే. అదొక విచిత్రంగా వుండేది. వారికి కొంచెం చెవుడు, వీరికి కొంచెం చెవుడు. వారు ఒకరి చెవి దగ్గర ఒకరు చెవి పెట్టుకొని అతి నెమ్మదిగా, ఏమేమి విషయాలు మాట్లాడుకుంటారో కానీ, అది చూడవలసినదే కానీ చెప్పడానికి వీలులేనిమాట. వారితో అతి సన్నిహితంగా వుండి రాష్ట్రానికి ఎంతో సేవచేసిన పెద్దలు యింకా కొంతమంది కూడా గతించారనుకోండి, ఈనాడు యీ సభవారు. మనం శ్రద్ధాంజలి ఘటించడమే కాకుండా, వారి కుటుంబంవారికి సానుభూతి తెలియబరచడమే కాకుండా. అన్నిటికంటే ముఖ్యంగా వారు ఏ ముఖ్యమైన విషయాలకోసం కృషి చేశారో వాటిని మనం మరచిపోకుండా వుండడం మన కర్తవ్యమని అందరికీ మనవిచేస్తూ నేను యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, మాడపాటి హనుమంతరావు పంతులుగారు యీనెల 11వ తేదీన సాయంత్రం ఐదున్నర గంటలకు పరమపదించడం మనందరికీ తెలిసిన విషయమే. వారు యీ రాష్ట్రానికి ఏ విధంగా మార్గదర్శకులైనారనే విషయం కూడా మనందరం యిన్ని సంవత్సరాలనుంచి చూస్తూనే వచ్చాము. ఇంతేగాదు, స్వాతంత్ర్యం సిద్ధించకముందు నైజాం పరిపాలనలో కేవలం సంఘసేవ చేయడం కూడా ఎంతో కష్టమైన రోజులలో వారెంతో నేర్పుతో గ్రంథాలయాలనేర్పాటుచేసి, వాటిద్వారా రాజకీయచైతన్యాన్ని కల్పించడానికి ప్రయత్నం చేయడం కూడా మనం చూచాము. ఆ రోజులలో గ్రంథాలయాలనేర్పాటు చేయడం కూడా ప్రభుత్వానికి యిష్టం లేకుండా వుండేది. అటువంటి రోజులలో హనుమంతరావు పంతులుగారూ, తదితర పెద్దలు ముఖ్యంగా కొండా వెంకటరంగారెడ్డిగారూ, సురవ

రం ప్రతాపరెడ్డిగారూ, యీ ముగ్గురు వ్యక్తులూ ఎంతో కృషి చేయడం మనమంతా చూస్తూవచ్చాము. అప్పుడు రాజబహద్దూర్ వెంకటరామారెడ్డిగారు హైదరాబాదు రాష్ట్రానికి పోలీసు కమిషనరుగా వుండేవారు. వీరు వారి సహాయం కూడా తీసుకుంటూ వచ్చారు. ఆ సహాయం నేరుగా తీసుకునే అవకాశంలేదు. అప్పుడు గ్రంథాలయాలతో పాటు వసతిగృహాల ఏర్పాటుకూడా తలపెట్టి ఆ కార్యక్రమం సాగించారు వారు. అప్పుడు పల్లెటూరి విద్యార్థులకు యిక్కడ వసతి సౌకర్యం లేకుండా వుండేది. అటువంటివారంతా యీ వసతిగృహాలలో వుండి చైతన్యం కల్పించుకోవడం జరిగింది. ఇప్పుడు యీ రాజకీయాలలో ఏ పార్టీకి చెందినవారైనప్పటికి అందరూ కూడా వారు నెలకొల్పిన హాస్టల్సులోనేవుండి చదువుకున్నవారే నని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. మేమంతా కూడా ఆ హాస్టల్సులో వుండి, ఆ పెద్దలు ఆశీస్సులు పొందినవారమే. రాజకీయ చైతన్యానికికేగాక భాషా వికాసానికి కూడా ఆ పెద్దలు ఏ విధంగా ప్రయత్నం చూస్తూవచ్చారో మనందరికి తెలుసు. అన్నిటికంటే చెప్పకోదగ్గది, పంతులుగారిలో గర్వమనేదేమీలేదు, వారు నిగర్వి. గర్వమంటే ఏమిటో వారికి తెలియందు. నిరాడంబరజీవి వారు. వారిలో, నమ్రత ముందు పుట్టిందా, హనుమంతరావుగారు ముందు పుట్టారా అని అనుకుంటూ వుండేవారం. ఏ విషయమైనప్పటికి, మృదుమధురభావాలతో, నెమ్మదిగా మాట్లాడుడూ, ఎదటివారి మనసు నొప్పించకుండా చేస్తూవచ్చారు, లెజిస్లేటివు కౌన్సిలులోకూడా వారు ఎవరి మనసూ నొప్పించక కార్యక్రమాలుకు ఏ విధంగా నడుపుతూ వచ్చారో మనం చూచే వున్నాము. వారెన్నో సంస్థలు సృష్టించారు. కేవలం ఒక్క గ్రంథాలయాలేకాదు, రానురాను, వారు రాజకీయ చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తూ ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రంథాలయాల కాన్ఫరెన్సు మధిరలో ఏర్పాటు చేసినప్పుడు వారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహాసభ సిరిసిల్లలో ఏర్పాటు చేసినప్పుడు దానికి పంతులుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహాసభ రానురాను, స్టేటు పీపుల్స్ కన్వెన్సను, స్టేటు కాంగ్రెసుగా ఏర్పడడం జరిగింది. తరువాత స్టేటు కాంగ్రెసు స్వతంత్ర్యం సంపాదించడానికి ఏ విధంగా ప్రయత్నం చేసిందో, తరువాత ఏ విధంగా వృద్ధి ఆయినదో చూస్తున్నాము, ఊపిరి పీల్చుకోడానికి అవకాశం లేని రోజులలో ఇటువంటి చైతన్యం కలిగించి ఏ బాధలకు ఎవరూ గురి కాకుండా స్వాతంత్రం సిద్ధించడానికి ప్రయత్నం చేసేరో ఆ పెద్దలు మన మధ్య లేకపోవడం విచారకరం. వారు నిండైన జీవితం కొనసాగించగలిగారు. వారి ఆశయాలను మనం అమలు పెట్టడానికి ప్రయత్నం చేసినట్లయితే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. అన్నింటికంటె స్త్రీ విద్య, వయోజన విద్య గురించి వారు ఎంతో కృషిచేశారు. మేము హాస్టలుసో ఉంటే ప్రతిరోజు వారూ, కొండా వెంకటరంగారెడ్డిగారు, రాజబహదూర్ వెంకట్రామరెడ్డిగారు సాయంత్రం అయేసరికి ఒక రౌండ్ తీసుకొని రెడ్డి హాస్టలుకు వచ్చి పిల్లవారందరిని ఎంతో ఆప్యాయతతో పరామర్శించి ఒక తండ్రి పిల్లవానిని పరామర్శించినట్లు పరామర్శించి వెళ్ళేవారు. ఎంతో మందికి స్కాలర్‌షిప్స్ ఇచ్చారు. జిల్లాలనుంచి డబ్బు వసూలుచేసి పేద విద్యార్థులు జిల్లాలనుంచి వస్తే వారికి స్కాలర్‌షిప్స్ ఏర్పాటు చేసేవారు. కొంతకాలం అయిన తరువాత బాలికల పాఠశాల ఒకటి ఏర్పాటు చేయాలని వసతిగృహం ఏర్పాటు చేయాలని ప్రయత్నం

చేశారు. అందులో కూడా హనుమంతరావుగారు ముఖ్యమైన పాత్ర వహించడం మనకు తెలిసిన విషయమే. వెనుకబడిన తనాన్ని అజ్ఞానాన్ని, దూరం చేయడానికి ప్రత్యేకంగా కృషిచేశారు. ఈ రోజున అంతా మనం చూస్తే ఆ చైతన్యంబట్టే రాజకీయ పార్టీలన్నీ ఉత్పన్నం కావడం, స్వతంత్రం రావడం, ఆ సంస్థలలో చదువుకున్న వారే అన్ని రాజకీయ పార్టీలలోను ప్రధానంగా ఉండడం, ఇదంతా ఆయన కృషే కారణమంటే అతిశయోక్తి కాదని చెప్పక తప్పదు. వారు ఏ ఆశయాలు మనకు వదిలి వెళ్ళారో వాటిని అమలులో పెట్టడానికి ప్రయత్నం చేసినప్పుడే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. హనుమంతరావుగారితో నాకు సన్నిహిత సంబంధం ఉండేది. నేను అస్వస్థతగా ఉన్నప్పుడు వారు కూడా అస్వస్థులుగా ఉన్నప్పటికి కూడా వారి అబ్బాయిని పంపించి నా శరీరం ఎట్లా ఉందని ప్రత్యేకంగా తెలుసుకుని నేనంటే ఆసక్తి కనబరచిన వారు. వారంటే నాకు ఎప్పుడూ అమితమైన గౌరవం ఉంటూ వచ్చింది. అదే విధంగా ఎప్పటికి ఉంటుందని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో మా పార్టీ తరఫున ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ టి. లచ్చన్న:— అధ్యక్షా, ఆంధ్ర దేశంలోనే కాకుండా భారత దేశం మొత్తంమీద శ్రీ మాడపాటి హనుమంతరావుగారు చేసిన నిస్వార్థమైన సేవ గురించి వారి నిష్కల్మషమైన హృదయం గురించి వేనోళ్ళ కొనియాడుతున్న సంగతి మనకు తెలిసినదే, ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాతనే వారితో ప్రత్యక్ష పరిచయ భాగ్యం కలిగినప్పటికీ స్వతంత్ర పోరాట చరిత్రలో వారి పేరు తరుచు వింటూండే వారం. ఇప్పుడే ప్రతిపక్ష నాయకులు శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా, నిరంకుశ నైజాం ప్రభుత్వ పరిపాలనలో స్వతంత్ర భావాలను ప్రేరేపణచేసిన కొద్దిమంది మహా పురుషులలో వారు ఒకరని వారి జీవితం చాలా సంపూర్ణతతో పండిందని చెప్పవలసి ఉంది. నాకున్న పరిచయం రీత్యా వెనుకబడిన తరగతులు, హరిజనుల సమస్యల గురించి వారితో కొన్నిసార్లు చర్చించడం జరిగింది. ఆ సందర్భంలో ఎంతో హృదయపూర్వకంగా అరమరిక లేకుండా మాట్లాడుకున్నాం. మనస్ఫూర్తిగా సంఘ సంస్కరణ కోరుతున్న కొద్దిమంది వ్యక్తులలో ఆయన ఒకరని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదని నమ్ముతున్నాను. ఆయన పుణ్యజీవి అని చెప్పటానికి సందేహంలేదు. ఆ రోజులలో తెలంగాణా ప్రాంతంలోని కొద్దిపాటి నాయకులలో ఆయన ఒక్కరుగా వుండి ప్రజాసేవకు స్వాతంత్ర్య ఉద్యమానికి జీవం పోసి చైతన్యం కలిగించి హైదరాబాదు సంస్థానానికి భారతదేశ చరిత్రలో ప్రధాన కేంద్రంగా పరిఢవిల్లగలిగే అవకాశం కలిగించారంటే వారి సేవలను మనం విస్మరించడానికి వీలులేదని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఇటువంటి అమరజీవి గురించి ఏదైనా స్మారక చిహ్నం ఏర్పాటు చేయడానికి సభా నాయకులు అధికార రీత్యాగాని అనధికార రీత్యాగాని పూనుకుంటే మన కర్తవ్యం నిర్వహించినవారం అవుతామని నమ్ముతూ సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరఫున బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో ఆంధ్ర పితామహులైన పెద్ద వటవృక్షం కూలిపోయింది. రామచంద్రారెడ్డిగారు చక్కగా చెప్పినట్లుగా, నమ్రతకు మారుపేరు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు. నిండైన విగ్రహమే కాకుండా నిండైన హృదయం. ఎట్టి క్లిష్ట పరిస్థితులలోను ఒడుదుడుకులు లేని రాజకీయవేత్త. వారు రాజకీయాలలో ఎప్పుడూ చైతన్యవంతంగా ఉంటూ ముందడుగు వేసిన కృష్ణా జిల్లాలో జన్మించారు, తెలంగాణాలో పెరిగారు. 50 సంవత్సరాల క్రితమే విశాలాంధ్రకు ఒక విధంగా పెద్ద రహదారి నిర్మించిన దూర దృష్టిగల ఎక్కువ చైతన్యవంతుడైన ఆంధ్ర ప్రదేశ్ పౌరుడు ఆయన. వారి జీవితాన్ని చూచినప్పుడు, వారి తరువాతనే స్వర్గస్థులైన ఫ్రెంచి నాయకులు డీగాలీతో అనేక పోలికలు మనకు గోచరిస్తాయి. గాఢాంధకారమైన రోజులు నైజాం పరిపాలన రోజులు. అలాంటి కాలంలో, ఏదో వృత్తి కోసం ఇక్కడకువచ్చి, వారి ధర్మం చూసుకుంటూ, ఆనాటి పరిస్థితులలో ఎంతో నైపుణ్యంతో స్టేట్సుమెన్‌గా గ్రంథాలయ ఉద్యమం ప్రారంభించారు. మరొక ఉద్యమం ప్రారంభించడానికి ఆ రోజులలో అవకాశంలేదు. వామన అవతారం మాదిరిగా ఆ గ్రంథాలయ ఉద్యమంతోనే ఎంతో గొప్ప ఉద్యమం సృష్టించగలిగారు. ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు రామచంద్రారెడ్డిగారు చెప్పిన చరిత్రవల్ల మనకు గోచరం అవుతుంది. అనేక రంగాలలో ప్రప్రథమ గౌరవం సంపాదించుకునే గౌరవం, అదృష్టం వారికి కలిగింది. హైదరాబాదు నగరం కార్పొరేషన్ అయిన తరువాత ప్రథమ మేయరు ఆయన. శాసన మండలికి మొదటి చైర్మెన్ ఆయన, వారి నిస్స్వార్థ సేవ వల్లనే ఆయనకు అగ్ర తాంబూలం వచ్చేది. వారి జీవిత చరిత్రలోని విషయాలు మరల చెప్పాలంటే, ముఖ్యమంత్రిగారు రామచంద్రారెడ్డిగారు చెప్పిన తరువాత చర్విత చర్వణం అవుతుంది. అట్టి మహనీయునికి శ్రద్ధాంజలి ఘటించడమే కాకుండా లచ్చన్నగారు చెప్పినట్లుగా, శాశ్వతమైన స్మారక చిహ్నం నెలకొల్పడం మన కర్తవ్యం. ఈనాటి విశాలాంధ్రయే వారికి గొప్ప స్మారక చిహ్నం అనడంలో సందేహంలేదు. కొన్ని ఒడుదుడుకులున్నప్పటికి, వారి తపస్సు ఫలితంగా ఏర్పడిన విశాలాంధ్ర విశాలాంధ్రగానే వర్ధిల్లుతుందని, దానికి తగినట్లుగా వారికి సరియైన స్మారక చిహ్నం నెలకొల్పడం వారి వారసులమైన మన కర్తవ్యమని మనవి చేస్తున్నాను. చలోక్తి, చమత్కారం కూడా వారిలో చాలా ఉండేది. ఐదారు సంవత్సరాలు వారు చైర్మెనుగా ఉన్న తరువాత వారిని నేను కలవడం జరిగింది. నీవు డాక్టరువు కదా, నేను చైర్మెనుగా ఉండడానికి ఆరోగ్యం లేదని నాయకులంటున్నారు. నీవు నాకు సర్టిఫికేటు ఇస్తావా అని అన్నారు. అందువల్ల యిలాంటి పెద్దలు వటవృక్షం లాంటివారు కూలిపోయారు. మన మధ్యలేరు. రామచంద్రారెడ్డిగారు చెప్పారు వర్తమాన కాలంలో రాజకీయ నాయకులు అందరూకూడా వారు నెలకొల్పిన సంస్థలలో తర్ఫీదు పొంది ప్రజాసేవ చేస్తున్నారంటే వారు సిద్ధ సంకల్పులు. మన శాస్త్రముల ప్రకారం ఏ ఆశయముల కోసం కృషి చేశారో దానిని వారి జీవితకాలంలోనే వికసింపచేసి ఆనందించిన ధన్యజీవులు. అటువంటి సిద్ధ పురుషులు మన మధ్య లేరు. వారి ఆశయములను నెరవేర్చవలసిన అవసరం ఉంది. అది మనధర్మం. అటువంటి ఆంధ్ర పితామహునికి శ్రద్ధాంజలిని మా పార్టీ తరఫున కూడా సమర్పిస్తూ సభా నాయకులు

ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఆంధ్ర పితామహునిగా ప్రసిద్ధి గాంచినటువంటి పెద్దలు గురుతుల్యులైనటువంటి శ్రీ మాడపాటి హనుమంతరావుగారు చనిపోయినప్పటికి చిరస్మరణీయులు. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా వారు ఆంధ్రదేశ సమైక్యతకు ఒక రకంగా చిహ్నం అని మనం అంగీకరించక తప్పదు. కాబట్టి వారి మరణం సందర్భంలో ఏ రకమైన స్మారకార్థం యితరవాటిని చేసుకున్నా ఆంధ్రదేశ సమైక్యతను వృద్ధి చేయడానికి మనం కృషి చేయడం అనేటటువంటిదే వారిపట్ల సరియైన స్మారక చిహ్నంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. వారి సంగతి పెద్దలందరు కూడా బహుముఖమైన సేవను ఉగ్గడించారు. వారు సాహితీ వేత్తగా, పత్రికా రచయితగా గ్రంథాలయ ఉద్యమ స్థాపకులుగా అనేక సాంఘిక సంస్థలను నెలకొల్పినటువంటి ఉత్తమ ప్రజాసేవకులుగా వారి జీవిత సంగ్రహంలో కనిపిస్తూనే ఉంది. అదేగాక పత్రికా రచనలో కేవలం తెలుగు భాష గురించే కాకుండా ఉర్దూ పత్రిక ముషీరే దక్కన్ అనే పత్రికకు సంపాదకీయములు కూడా వ్రాయడం జరిగిందని విన్నాము. బహుముఖమైనటువంటి ప్రజ్ఞ కలిగినటువంటి వీరు కేవలం సాహితీ రంగంలోనే కాకుండా పెద్దలు చెప్పినట్లు అన్నిటికంటే వారు ప్రధానంగా చేసినటువంటి తెలంగాణాలో కర్కశమైనటువంటి నైజాం పరిపాలనా కాలంలో గ్రంథాలయ ఉద్యమం పేరిట ఉద్యమం ప్రారంభించడం అనేటటువంటిది వెనుకబడిన తెలంగాణా ప్రజలలో జాగరూకత చైతన్యం కలిగించడానికి తోడ్పడింది అని స్పష్టంగా కనిపిస్తున్నది. అటువంటి పెద్దలు చనిపోవడం చాలా విచారకరమైనప్పటికీ కూడా ఆంధ్ర జాతి సమైక్యతను వర్ధిల్ల చేయడానికి మనంచేసే కృషే నిజమైన స్మారక చిహ్నంగా ఉంటుందని మనవి జేస్తూ మా పార్టీ తరపున వారి కుటుంబానికి సానుభూతి అందచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ శ్రీ మాడపాటి హనుమంతరావుగారితో నాకు ప్రత్యక్షంగా సంబంధం లేనప్పటికీ వారు ప్రారంభించిన రాజకీయ సంచలనంలో ఒక భాగస్తునిగా కొన్ని విషయాలను క్లుప్తంగా చెబుతున్నాను. నిజానికి మనం హనుమంతరావు గారిని ఆంధ్ర పితామహ అని పిలవడంలో వాస్తవంగా అది చాలా చక్కని పేరు. అది ఎవరో ఒకరు లేకపోతే, కొందరు వ్యక్తులో లేకపోతే ఏ యూనివర్సిటీ యొక్క సారధ్య వర్గమో యిచ్చిన బిరుదు అని అనుకోవడం పొరపాటు అవుతుంది. వారి జీవితానికి తెలుగు దేశం చక్కని పేరు వారికి బిరుదముగా యిచ్చింది. నిజానికి విశాలాంధ్ర సమైక్యం అనే నినాదాన్ని స్పష్టంగా ప్రస్ఫుటంగా చెప్పనప్పటికీ తెలుగు జాతీయ చైతన్యాన్ని మొదటిసారిగా నిరంకుశంగా నైజాంచేత అణచివేయబడుతున్న తెలంగాణాలో మొదటిసారిగా శంఖారావం పూరించినది ఈ మహానుభావుడేనని చెప్పవచ్చు. మేము రాజకీయాలలో తెలుగు భాష తెలుగు సంస్కృతి అనే మాట వారియొక్క గ్రంథాలయోద్యమంనుంచే వారి సందేశాలనుంచే వారి సందేశాలను తెలియచేసే ప్రచురణలనుంచే చదివాము. తెలుగు సంస్కృతి బాగా దారుణంగా నిరంకుశముగా అణచివేయబడుతున్నప్పుడు తెలుగు భాష తెలుగు సంస్కృతి అని

మొట్టమొదటిసారిగా ఎలుగెత్తి ఔన్నత్యాన్ని చాటిన తెలుగు జాతీయ వీరుడు ఈయన అని చెప్పాలి. ఆ నాడు ఆంధ్ర మహాసభ ప్రారంభం రోజులలో సారధ్యం వహించి అనేక అభ్యుదయ శక్తులతో కలిసి పనిచేసినటువంటి సంస్థను స్థాపించిన మహానుభావుడు ఈయన అని చెప్పవలసి ఉంటుంది. ఇవ్వాళ తెలుగు జాతి యొక్క సమైక్యతకు అనేక ప్రతిబంధకాలు చిక్కులు ఎదుర్కొంటున్న రోజులలో వారు లేని లోటు మనం అడుగడుగునా ఎదుర్కొంటున్నాము. అయినప్పటికీ వారి జీవితాదర్శం ద్వారా చిక్కులను అధిగమించడానికి అఖండ జ్యోతిగా మనకు వెలుగునిస్తున్నది. అందువల్ల ఈ రోజు వారి జీవితానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ సమయంలో తెలుగు జాతి యొక్క సమైక్యతను కాపాడేటటువంటి మన బాధ్యతను మనం నెరవేర్చడమే వారి యెడల మనం మన కర్తవ్యాన్ని నిర్వహించిన వారం కాగలం అని నా విశ్వాసం. అందువల్ల వారి యొక్క మరణానికి మా పార్టీ తరఫున సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రామనాధం:- అధ్యక్షా, ఆంధ్రభాషకు, ఆంధ్రజాతి సమైక్యతకు ఎనలేని కృషిచేసి స్వర్గపధం చేరిన ఆంధ్ర పితామహులు, ఈనాడు మనరాష్ట్రం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల సమయంలో మనమధ్య లేకపోవడం తీర్చలేని లోటు. వారు నిరాడంబర జీవి. చాలా మెత్తటి మనస్సు కలవాడు. మృదుమధుర సంభాషణా చాతుర్యం కలిగినవారు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు. మన సభా నాయకులు చెప్పినట్లు వారితో మాట్లాడినవానిని ఆకర్షించగలిగిన శక్తిగలవారు. పూర్వం నిరంకుశముగా నడిచిన నైజాం సంస్థానపు రోజులలో స్వతంత్రంకోసం పోరాడినటువంటి దీక్ష యువకులలో ప్రజలలో కలుగజేసినటువంటి పేరు వారికే దక్కుతుంది. అటువంటి శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఈ సమయంలో లేకపోవడం మనకు తీర్చలేని లోటు. వారి మరణానికి సానుభూతి, సంతాపాలు తెలుపుతూ ఈ తీర్మానంతో మా పార్టీ తరఫున ఏకీభవిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డా. టి. యస్. మూర్తి:- అధ్యక్షా, మాడపాటి హనుమంతరావుగారి జీవితమును తలచుకొన్నప్పుడు ఒళ్ళు పులకరించని తెలుగువారు వుంటారని నేను అనుకోను. విద్యార్థిదశలో మాతోటి వాళ్ళము అప్పుడప్పుడు బాధపడుతూ వుండేవాళ్ళము. మద్రాసు అంటే అరవము, హైదరాబాదు అంటే ఉర్దు. ఆఖరుకు హార్లిక్సు అడ్వర్టైజుమెంటులో కూడా తెలుగుకు స్థానము వుండేదికాదు. అటువంటి దైన్య పరిస్థితిలోవున్న తెలుగు భాషకు జీవము పోసినవారు మాడపాటి హనుమంతరావుగారు. గ్రంథాలయ ఉద్యమాన్ని నడుపుతున్నప్పుడు సి. ఐ. డి. లు వారి వెంబడి వున్నప్పటికీ తెలుగుజాతికి సేవచేసిన ఖ్యాతి హైదరాబాదు రాష్ట్రములో వారికే దక్కినది. నెమ్మది, నెమ్మదిగా లైబ్రరీ మూవ్‌మెంటుద్వారా ఆంధ్రమహాసభలు అని- దానిలో కొన్ని చీలికలు వచ్చినప్పటికి- హైద్రాబాదు కాంగ్రెసు అని స్టెప్ బై స్టెప్ రాజకీయ చైతన్యము పెంచి ఇక్కడున్న తెలుగు ప్రజలను జాగరూకులనుచేసి, తెలుగుజాతి ఒక్కటిగా వుండాలనే ఆశయమును వారి జీవితములో చూసి సంతోషపడి జీవితాన్ని చాలించినవారు మాడపాటి హనుమంతరావుగారు, పెద్దలు చెప్పినట్లు మధ్యలో కొంచము ఒడుదుడు

కులు వచ్చినవి అనుకోండి. వాటిని అధిగమించి తెలుగుజాతి ఐక్యతను నిలబెట్టడానికి తగిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆశిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా పార్టీ తరఫున, మా తరఫున సానుభూతిని తెలియజేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :- అధ్యక్షా, అలకు ఎదురు ఈదడము కష్టము. అలనాడు రాజకీయ రంగములోగాని, సాంఘిక రంగములోగాని, విద్యారంగములోగాని ఎదురు ఈదడం చాలా కష్టమైన విషయము. అటువంటి సందర్భములో వ్యక్తులు త్యాగజీవులై జీవితమంతా ధారపోసి సంపాదించిన విశాలాంధ్రలో ఈ రోజున ముసలము పుట్టిన విషయము మనకు అందరకు తెలుసు. వారి ధ్యేయము అది కాబట్టి ఎవరిలో ఎన్ని తప్పులున్నప్పటికి సర్దుబాటు చేసుకోవలసిన అవసరము ఎంతైనా వుంది. దానిని సక్రమము, సద్వినియోగము చేసుకొన వలసివుంది. అప్పుడే త్యాగము చేసినవారి ఆత్మకు శాంతి కలగడానికి అవకాశము వుంటుంది. రాజకీయ జీవితములో ఎవరైతే త్యాగమయులుగా వుంటారో వారిని ప్రక్కకు నెట్టివేసే పరిస్థితులు ఏర్పడుతున్నవి. అటువంటి దానిలో అప్పుడప్పుడు వీరుకూడా ప్రక్కకు తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నిరాడంబర జీవిగా వుండడము గొప్ప విశేషము. మనిషిలో ఎప్పుడూ వుండవలసిన సమర్థతా, వినయము వీరిలో వున్నవి. పూర్తి జీవితాన్ని గడిపారు. అటువంటి వారికి జోహార్లు అర్పించవలసిన అవసరము ఎంతైనావుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:- అధ్యక్షా, మాడపాటి హనుమంతరావుగారు పెద్దలు అని చాలా గొప్పగా చెప్పారు. వారు మాజీ మేయరు. లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్‌గా వుండిరి. వారు చనిపోయిన రోజున వావిలాల గోపాలకృష్ణయ్యగారు అక్కడ కనుక లేకపోతే లారీకూడా దొరికేదికాదు. ఇంత పెద్దమనిషి. పేరుపొందిన మహాపురుషుడు మేయరు ఫస్ట్ సిటిజన్ ఆఫ్ ది సిటీ కాబట్టి వారు ఎవరు అయినప్పటికి ఎంత మర్యాద యివ్వాలో అంత మర్యాద యివ్వవలసి వుంటుంది. 1951 సం. లో మేము అంతా మునిసిపల్ ఎన్నికలలో వచ్చాము. ఆయన మేయరుగా వచ్చారు. 1954లో లోకల్ బాడీస్ కాన్ఫరెన్సు అయినది. వారుచైర్మన్‌గా వుండను అంటే అందరూ బ్రతిమలాడి వారిని పెట్టారు. వారికి చేతకానప్పుడు ఒప్పుకోవాలి అని రిజల్యూషన్ పాస్ చేయించాను. అటువంటి మహా పురుషుడు పోవడము మనకు తీరని లోటు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఎటువంటి ఆశలు లేకుండా ఎటువంటి సేవచేయాలో అంత సేవ చేశారు. వాటిని మరువకూడదు. విద్యా విషయములో మగపిల్లలకు, ఆడపిల్లలకు చేసిన సేవ మరవరానిది. వారు చూపినదారిన మనముకూడా నడచుకొంటే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. ఈ సంతాప తీర్మానమును బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుచూ, వారి కుటుంబానికి మా పార్టీ సానుభూతినికూడా తెలియజేయాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ రెండు రిజల్యూషన్స్ వున్నవి. 1. మాడపాటి హనుమంతరావుగారు, 2. సి. వి. రామన్‌గారి సంతాప తీర్మానాలు వున్నవి. ప్రెసిడెంటు నాసర్‌కి తీర్మానము పెట్టలేదు. ఆ రిజల్యూషన్ కూడా మూవ్ చేయాలని కోరుచున్నాను.

شری سلطان صلاح الدین اویسی - اسپیکر سر - هاؤز میں جو رزولیوشن شری ماڈا پتی هنمنت راؤ کے تعلق سے پیش کیا گیا هے میں اپنی اور اپنی پارٹی کی طرف سے اسکی پوری پوری تائید کرتا هوں -

ایسے وقت میں جبکہ هندوستان میں اچھے سیاست دانوں کی کمی هے ایسے میں ایک اچھے سیاست دان اور ایک اچھے انسان کا هم سے جدا هوجانا بڑا المیه هے - وہ ایک نیک کردار اور با صلاحیت انسان تھے -

میں اس تعزیتی قرارداد کی تائید کرتا هوں اور انکے پسماندگان کے غم میں پورا پورا شریک هوں -

श्री बदरी विशाल पित्ती :- उपाध्यक्ष महोदय। श्री माड-पाटि हुमंत राव के निधन पर आम तौर पर उन के परिवार के प्रति सहानुभूति प्रगट का जा रही है। यह औपचारिकता में भी निभाए देता हूँ। वसे व्यक्तिगत रूप से मेरा उन से संबंध रहा है। उन के एक विशेषता यह थी वह आयु में अनुभव में बडे होने के बावजूद भी मेरे जैसे आदमियों से जो आयु और अनुभव में उन से कम है अच्छी तरह से मिलते थे। कोई बडा आदमी मर जाता है तो सहानुभूति प्रगट की जाती है। लेकिन उन के गुणों को भुला दिया जाता है। उन का यह गुण सब को सामने रखना चाहिए कि वह मामूली आदमीयों से भी आदर के साथ मिलते थे और उन के पास सब को समान व्योहार मिलता था

एक तकरीर में यह कहा गया कि वे विशालांध्र के बडे हामी थे। लेकिन हमे इस इतिहास को नहीं भूलना चाहिए कि फज़ले अली कमीशन की रिपोर्ट में यह बताया गया है कि इस कमीशन के सामने उन्होंने प्रथक तेलंगाना की ताईद की थी।

में अपनी और से और अपनी पारटी की और से उनके परिवार से अपनी सहानुभूति प्रगट करता हूँ।

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ:- అధ్యక్షా! మాడపాటి హనుమంతరావుగారితో ప్రజాజీవితములో ప్రేరణ చెందినవారిలో నేను ఒకడిని. నిజాము ప్రభుత్వకాలములో

రాజకీయ స్వాతంత్ర్యంలేని పరిస్థితులలో సాంఘికంగా, వైజ్ఞానికంగా, రాజకీయంగా విప్లవం సాగించాలనే ఉద్దేశ్యముతో శాంతియుతమైన నిర్మాణ కార్యక్రమాల ద్వారా వారు పనులకు పూనుకున్నారు. ఆ కాలములో మాలాంటి వారికి ప్రోత్సాహం కలిగించి, చిన్న తరగతులకు చెందినవారికి కుల సంఘాలను పెట్టి, వారు తమ సాంఘిక, వైజ్ఞానిక శక్తులను పెంపొందించుకోవడములో, రాజకీయ చైతన్యము కల్పించడములో హనుమంతరావుగారు మార్గదర్శకులు అయినారు. వారి ప్రోత్సాహం ఫలితంగానే పద్మశాలి సంఘ కార్యక్రమాలలో కొంత అభివృద్ధి కలిగింది. రెడ్డి హాస్టలును చూచిన తర్వాత మాడపాటి హనుమంతరావుగారి సలహా ప్రకారమే పద్మశాలి హాస్టలు నిర్మాణము చేయడానకి పూనుకున్నాము. నేను గర్వించి చెప్పదలచుకొన్నాను. ఆ రోజులలో ఎందరు మంత్రులు వున్నప్పటికి, పద్మశాలి ప్రముఖులు పద్మశాలి హాస్టలు నూతన భవనానికి మాడపాటి హనుమంతరావుగారి కర కమలములచేత శంఖుస్థాపన చేయించారు. అటువంటి గౌరవం వారికి వుంది. బి. రామకిషన్‌రావు, కొండా వెంకట రంగారెడ్డిగార్ల శ్రేణికి చెందిన వారిలో వీరు ఆఖరువ్యక్తి, వీరి అంతముతో, కేవలం తెలంగాణాయే గాకుండా, అప్పటి నిజాంరాష్ట్రము, తరువాత హైదరాబాదురాష్ట్రము, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్, యావత్తు తెలుగు ప్రపంచానికి సంబంధించినటువంటి మహత్తరమైన చరిత్ర ఘట్టము పూర్తి అయిందని చప్పడములో యేమాత్రం అతిశయోక్తి లేదని మనవి చేసుకుంటున్నాను. మనము యిప్పుడు వారిని తెలంగాణ ఆంధ్ర అన్న ఘర్షణాత్మకమైన విషయములో వాడుకోవడం మంచిదికాదు, వారి భావం వ్రాతమూలకంగా వుంది. వృద్ధావస్థలో లేకుండావుంటే నిజంగా వారు తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించే వారనడములో సందేహంలేదు. వారికి జోహార్లు అర్పించేటప్పుడు యిటువంటి తగాదాకు దారితీసే చర్చను తీసుకరావడం మంచిదికాదు. మాడపాటి హనుమంతరావుగారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ, వారికి ఉన్నటువంటి శాంతి చిత్తం, సద్బుద్ధి సేవానిరతి, ప్రజారంగములో ఉన్నటువంటి వారికి ఆదర్శప్రాయంగా వుండగలవని, ఉపకరించగలవని ఆశిస్తూ శ్రీ మాడపాటి హనుమంతరావుగారికి నా జోహర్లు అర్పిస్తున్నాను. తెలంగాణ కాంగ్రెస్ పక్షమునుండి వారి ఆత్మకుశాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి :— అధ్యక్షా, పూజ్యులు మాడపాటి హనుమంతరావు గారి విషయం, వారి చరిత్ర విషయం యింతవరకు చాలామంది సోదరులు, ముఖ్య మంత్రిగారు సెలవిచ్చారు. వారి జీవిత కథను చెప్పాలంటే అదొక భారత గాథ. నేను 40 ఏండ్లుగా వారికి శిష్యురాలిగా వుంటూ, వారివెంట తిరుగుతూ వారితో పని చేస్తూ, వారి ఆజ్ఞలో వున్నదానిని. నైజాము ప్రభుత్వములో - హరిజనులకు విద్య లేనప్పుడు- వారు హరిజనవాడలో చిన్న చిన్న పాఠశాలలు పెట్టించి జంగం అయ్యావార్ల చేత విద్యను బోధించారు. అలాంటి మహా పురుషులు- వారికి ఏ పదవిగాని, ఏ అధికారంగాని అవసరంలేకుండె, వారికి దేశసేవ అన్నది ఒక్కటే ముఖ్యంగా వుండేది. విద్య విషయములో వారు ఎక్కువ శ్రద్ధతీసుకున్నారు. ఈనాటి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంవారి శ్రద్ధతోనే నిర్మింపబడింది. ఆ నాడు ఆంధ్ర బాలికల ఉన్నత పాఠశాల ఒక గుడిసెలో ప్రారంభించబడి, యీ నాడు అందులో కొన్ని వేలమంది

బాలికలు చదువుచున్నారు. అందులో సరోజనమ్మ, నేను విద్యార్థినులుగా వుంటిమి. మేమందరము వారి ప్రేమలో పెరిగి మంచిమార్గములలో నడిచామంటే అంతా వారిదయ. వారు చాలా పెద్దవారు. వెంకట్రామరెడ్డి కాలేజి కట్టేటప్పుడు, ఆ ఆవరణలో - అది సర్కారు భూమి - దానిలో 50 గుడిసెలు వుండేవి. అప్పుడు వారు పురపాలక సంఘానికి మేయరు. నేను Member గా వుండేదానిని. పండిత నెహ్రూగారు ఆ కాలేజీకి పునాదిరాయి వేయడానికి వస్తున్నారు. గుడిసెలు లేయాలని కలెక్టరు - రాజేశ్వరరావు అన్నాడు. నేను లేయను అన్నాను. పండిత నెహ్రూ రావడానికి యింకా మూడు రోజులు వుంది. అప్పుడు హనుమంతరావుగారు Car వేసుకొని రాత్రి ఒంటిగంట సమయంలో నా దగ్గరకు వచ్చారు. ఏమమ్మా! సుమిత్రా ఒప్పుకో. నీ జీవితమంతా స్త్రీలకొరకే ధారపోస్తున్నావు. యిదికూడా స్త్రీలకొరకే. నేను చచ్చినా, బ్రతికినా యిదొక చిహ్నముగా వుంటుంది, ఒప్పుకోవాలన్నారు. మరునటిరోజు Social Service నుండి రు 500/- యిప్పించి స్థలము తీసుకొని ఇండ్లు తయారుచేసి అద్దుగోడపెట్టి shift చేసిన తరువాత పండిత నెహ్రూగారితో అక్కడ పునాదిరాయి వేయించారు. అలాంటి మహనీయుడు. స్త్రీ విద్య వారికెంతో ప్రధానము. ఒక స్త్రీ చదువుతున్నదంటే వారు ఎంతో సంతోషపడేవారు. అంతేగాకుండా కళలు, ఆటలు, పాటలు, నాట్యాలు అంటే వారు సంతోషపడేవారు. ముఖ్యంగా వారు విద్యను కళను పోషించారు. ఏ స్వార్థము వారికిలేదు. పండు పండుగా వున్నవారిని నేను రెండుమాసాల క్రింద చూశాను. ఆ తల్లి మాణిక్యమ్మ గాంధీజీకి ఆ కస్తూరిబాయి కుడిచేయిగా వున్నట్లే, వీరికి మాణిక్యమ్మ మహాతల్లి వుంది. పసిబిడ్డను చూచుకున్నట్లు చూచుకుంటూ, వంటేలు పోసుకున్నా పసిబిడ్డకు సేవచేసినట్లే చేస్తూంది ఆ మహాతల్లి. అలాంటి భార్యలేకుంటే వారు నిస్వార్థమైన సేవ చేసేవారుకారు. ఎప్పుడు ఆ తల్లి యీ సొమ్ముకావాలి, యీ బట్ట కావాలని కోరలేదు. కొద్దుబట్ట కడుతూ నుదుట కుంకుమ పెట్టి చక్కగా ఒడుదుడుకులు లేకుండా కాపురం చేసింది. అలాంటి వారికి యీనాడు భగవంతుడు వేరుబాటు కల్పించి అలాంటి మహనీయుడు లేకుండా చేసినందుకు నేను చాలా దుఃఖిస్తున్నాను.

ఆయన పెద్దవారు, వచ్చిన వారంతా పోకతప్పదు. శ్రీ టంగుటూరు ప్రకాశముగారు, అసెంబ్లీ మొదలైన దానికంటే అయిదు నిమిషాలు ముందేవచ్చి, కళ్ళు కనపడకుండా, వారు బైటికి మూత్రానికైనా పోకుండా, వారు చివరవరకూ కూర్చుంటూ మరల మనిషి వచ్చేవరకూ కూర్చుండేవారు. అట్లానే వీరికి ముందు శబ్దము గుర్తుపడుతూ ముఖముచూచి పరిచయము చేసే పరిస్థితి లేకపోయినా ఫలానావారు వచ్చినారంటే ఎంతో ప్రేమతో మాట్లాడి, ఏమమ్మా! నీవు బాగా పనిచేస్తున్నావా, చాలా చెయ్యాలి మనదేశానికి సేవ. ఏదైనా, నీవు, చెబితే మంచిదని చెప్పేవారు. అలాంటి మహనీయుడు ఈనాడు లేడు. మనమంతాకూడా, ఇప్పుడే శ్రీమతి ఈశ్వరీబాయిగారు చెప్పినట్లు లాబీపాస్ దొరకలేదంటే ఇక చెప్పేది ఏమున్నది: మన ముఖ్యమంత్రిగారు ఊళ్ళోనే వుండవచ్చు గదా ?

శ్రీ కె. వి. నరసింహారావు:— ఇది సరియైనది కాదు. వారు తెలియక చెప్పారు. ముఖ్యమంత్రిగారు మా ఉపముఖ్యమంత్రిగారు, హైదరాబాద్ లో ఉన్నప్పుడు వారిని అభిమానముగా దహనముచేస్తే మన ధర్మము ఉండేది. అయినా

వారు చేసి పెట్టిన చిహ్నములు చాలా ఉన్నవి. అది గౌరవ సభ్యులందరికీ తెలుసు.

శ్రీ పతి సుమిత్రా బాయి :— అందులో ఒకటి ఆంధ్ర యువతీ మండలి అని అది మన ముఖ్యమంత్రిగారికి తెలియక పోలేదు. మరి వెంకట్రామరెడ్డి కాలేజి ఇలాంటివి చాలా వున్నవి. సేవచేసిన మహనీయుడు. అవి ఉన్నాగాని మీరందరు ఈనాడు చిరకాలము సేవాచిహ్నము ఉండేట్లుగా ఎంతో శ్రద్ధ తీసుకొని ఉత్సాహము అందించేదిగా కూడా గమనించాలని అనుకొంటున్నాను. అట్లా చేయదము మన ధర్మమని నేను ముఖ్యమంత్రిగారితో, ఉపముఖ్యమంత్రిగారితో మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి వారి ఆత్మకు భగవంతుడు శాంతి కల్గించుగాక అని కోరుతూ, ఈ సమయము ఇచ్చినందుకు మీకు కూడా అభినందనలు తెలుపుతూ సమాప్తము చేస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా, ఆనాడు అరవల పరిపాలనలో ఆంధ్రులు, ఇటు నైజాము పరిపాలనలో తెలంగాణా ప్రజలు అవస్థపడుతూ భాషావిధానములో న్యాయమైనటువంటి మార్గాలలో విముక్తి కోసము పాటుపడే రోజులలో వారు నిజముగా ఒక దీక్షతో గ్రంథాలయాల ఉద్యమాన్ని నడిపించారు. ఆంధ్ర మహాసభను స్థాపించారు. ఆంధ్ర భాషాసేవను చేసినటువంటి ఆంధ్ర పితామహుడు. వారికి సంకల్పసిద్ధి ఉన్నదని చెప్పడానికి మన ఆంధ్ర ప్రదేశ్ అవతరణే కారణమని చెప్పడానికికూడా, ఈ ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు జరిగిన పోరాటానికి వారు మార్గదర్శకులని చెప్పడానికి కూడా ఏ మాత్రమూ సందేహములేదు. అలాంటివారు గ్రంథాలయములు ఒక వ్యవస్థలో స్థాపించడానికి కారణము అవుతున్నది అన్న విధానానికి రుజువుచేసిన మహానాయకులని చెప్పడానికి ఎలాంటి సందేహములేదు. అందువల్లనే నంకీ ఈనాడు ఒకే ఒక భాషా ఉద్యమాన్ని మరికొంత మూరమునకు, భాషాసేవను ప్రముఖముగా తీసుకొని రాజ్యాన్ని స్థాపించుకోగలిగినటువంటి డి. యం. కె. అనుసరించేటటువంటి విధానాలు ఏమైనా మాడపాటి హనుమంతరావుగారు కూడా ఈ భాషాసేవను ముఖ్యముగా తీసుకొని కళారంగమును, నాటక రంగమును వారు రచించినటువంటి వ్యాసాలు మూలముగా అనంది బోధన పేరిట స్వతంత్ర జీవిగా ప్రతి యువక హృదయములోకూడా జ్యోతిని వెలిగించినటువంటి మహానుభావుడు. అలాంటి భాషాసేవ తత్పరుడు మనకు కరువై పోయినాడు. ఈనాడు ఇక్కడ తెలంగాణాలో ఉన్నటువంటి తెలుగు మరచినటువంటి, తెలుగువారు ఆంధ్రులు ఒక్కటే అనేటువంటి భావాన్ని గ్రంధరూపేణా చేపట్టి, వారిలో పురికొల్పి వాటిని పెంచి ఈనాడు ఆంధ్రులు అంతా ఒక్కటే అనేటువంటి భావాన్ని చూపెట్టిన మహానుభావుడు. ఆంధ్రలో పుట్టి తెలంగాణాలో పెరిగి ఆంధ్రదేశానికి చేపట్టిన ఆయన జీవితానికి, ఆయన మనస్సుకు శాంతి కల్గించేలాగా ఈనాడు ఆంధ్ర తెలంగాణా అనేటువంటి విభేదము లేకుండా ఒక్కటే ప్రాంతీయ దృక్పథముతో వారి ఆత్మకు శాంతి కల్గించేలాగా ప్రవర్తించే విధానాన్ని అనుసరిస్తే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని ఆశిస్తున్నాను. సభానాయకుడు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీమతి బి. సరోజిని :— ఉత్తర యుగముపైన భరతమాత దుఃఖిస్తున్నది. "జాతస్య మరణం ధృవం" అన్నారు పెద్దలు. కాని మరణములోకూడా చిరం

జీవులై ఉండేవారు కొందరు. ఆ తరగతికి చెందినవారు మాడపాటి హనుమంతరావుగారని తమతో మనవి చేస్తున్నాను. శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు చక్కగా వారి విషయమై చెప్పినారు. వారు యువజనుల విద్యపట్ల స్త్రీ విద్యపట్ల ఎంతో ఉత్సాహముతో పనిచేసిన పెద్ద కార్యకర్త అని చెప్పకతప్పదు. ముఖ్యముగా తెలంగాణా ప్రాంతములో స్త్రీలు విద్యావంతులైనారంటే ఆ కీర్తి త్రిమూర్తులకే దక్కుతుందని తమతో మనవి చేస్తున్నాను. ముఖ్యముగా రాజ బహద్దూర్ వెంకట్రామ రెడ్డిగారు, బూర్గుల రామకృష్ణరావుగారు, సురవరము ప్రతాపరెడ్డిగారు, వడ్లకుంటి నరసింహారావుగారు అని తమకు కూడా తెలిసిన విషయమేనని తమతో మనవి చేస్తున్నాను. ప్రతి దినము శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లు అటు రెడ్డి హాస్టల్‌కు గాని ఇటు బాలికల ఉన్నత పాఠశాలకుగాని చక్కగా సమయానికి 4½ గంటలకో, 5 గంటలకో వారు బగ్గీలో వచ్చినట్లుగా, ఇప్పుడు చూస్తూనట్లుగా కళ్ళ ముందర కనిపించినట్లుగా జ్ఞాపకము వస్తున్నది. ప్రతి బాలికను పిలిచి, నాకు కూడా అదృష్టము ఉంది, నారాయణగూడ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకోడానికి, అప్పుడు అక్కడికి సాయంకాలము వచ్చినప్పుడు ప్రతిదినము ప్రతి బాలికను పిలిపించి ఏమి చేస్తున్నావు ఈమె extra curricular activities ఏమి ఉన్నాయని కూడా ఎంతో శ్రద్ధగా తల్లిదండ్రులకంటే ఎక్కువ శ్రద్ధగా చూచుకొనేవారు. రాజ బహదూర్ వెంకట్రామరెడ్డిగారు, మాడపాటి హనుమంతరావుగారు స్వాతంత్ర్యము కోసము సమరముచేస్తూ ఉన్న మహారథులుగా ఉన్న మహారథులైన వీరిలో హనుమంతరావు గారు కూడా ఒకరని చెప్పక తప్పదు. గ్రంథాలయాలద్వారా కళామోహిని అనుభవిస్తూ వుంది. రాజబహద్దూర్ గారు పోలీసు కమీషనర్ ఏమిటి లోపల ఈ స్వాతంత్ర్యము కోసముచేసే సమరము ఏమిటనే ఆశ్చర్యము కలుగడము వారి దివ్యదృష్టి వారి భావిదృష్టి నిజముగా ఆశ్చర్యకరమంటే ఆశ్చర్యకరము. ఇవి కేవలము మహానాయకులకే తగినాయని చెప్పక తప్పదు. స్త్రీ విద్య లేనిది దేశములోటు పోతుందని మాత్రము వారు గ్రహించి ఉన్నారు. నిజముగా ఈ ప్రాంతములో చదువుకొనే యువజనులు కొందరు స్త్రీలుగానీ, రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లు, ఏ తరగతికి చెందినవారైనా ఏ పార్టీలో ఉన్నవారైనా వారికి మాత్రము ఋణపడి ఉన్నామని చెప్పడానికి ఎంతో గర్వపడుతున్నాము. అయితే ఆ నిరంకుశ ప్రభుత్వము సాగేకాలములో నైజాము ప్రభుత్వములో తెలుగు మాట్లాడితే మహానీచముగా భావించేవారు. అట్లా అటువంటప్పుడు కృష్ణదేవరాయల లైబ్రరీద్వారా, ముఖ్యముగా కవి సమ్మేళనమును తెలుగు భాషను దిద్ది తీర్చిన అభిమానము అందరికీ ఒకటి ఉంది. తద్వారా వారు తెలుగు భాషకు సేవచేసినారని ఎంతో గర్వముగా చెప్పకోక తప్పదు.

అధ్యక్షా, ఆ కాలములో ఆ రోజుల్లో తెలుగు మట్లాడటము చాలా నీచముగా వున్నప్పుడు ఆంధ్రబాలికల ఉన్నత పాఠశాలలో "రామహః రామోరామః" అనే సంస్కృత అమరాన్నికూడా వారే మొదలుపెట్టినారంటే దానినిబట్టి తెలుగు భాషపట్ల, సంస్కృత భాషపట్ల వారికిగల అభిమానము మీరు గ్రహించుకోవచ్చు.

అధ్యక్షా, వారిభార్య సతీమణి అయిన మాణిక్యమ్మగారికి భగవంతుడు శాంతినిచ్చుగాక, ఆ పరమ పురుషుని ఆత్మకు శాంతినిచ్చుగాక అని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకొంటున్నాను.

SRI A. MADAN MOHAN :— Mr. Deputy Speaker, Sir, while sharing the sentiments of this House and also agreeing with the Leader of the House and the Leader of the Opposition about the Resolution that has been moved in respect of Sri Madapati Hanumantha Rao, I may say that if we have to pay tributes, there were many parts of life, where we have to confine ourselves in actually expressing our tributes either for him or for the family. But it is really unfortunate that even on occasions like this, people would like to express or to give vent or to make up and express their opinion for consolidation of integretion. It is really unfortunate. As my colleague said, the Fazil Ali Commission Report is sufficient for this. I for one never take this opportunity or try for political capitalisation. It is really unfortunate that the Leader of the House has not paid real tributes to him.

It is really painful that the Government has not even cared to give state honours to eminent personalities like Madapati Hanumantha Rao. Some of these people try to shed crocodile tears and try to take advantage of even after his life. Is it not a pity on any part of the Government ? Actually for this State being created, he made so many sacrifices either for Telugu language or this region or that region. If you consider that he is a representative of this region or that region, or for any person in the Government representing, the Government should actually pay the state honours. If we don't discharge duties actually in such situations, it would be unfortunate. It is exactly the conduct in our political life, and public life that is making the people think of us. It should inspire the objective. Our political life and conduct of public life should not mean something else and this is the occasion where I feel necessary to express my views. Why should we drag ourselves the great man who had lost his life for small political considerations and try to take advantage of this political issue. I may again say that this House will take note of the sentiments. I know him right from my childhood. Let us take lessons from him. Let us also take note of somany of his teachings. He was one of those who always believed in seeing what he had meant or otherwise thought. So if at all we think that his soul may rest in peace, let us really take a solemn affirmation right from now that we will, in our public life, not try to hypocrate, and at the same time in this democratic set up. let us be very positive and objective. This tribute and this thinking, I am sure, is going to really rest his soul in peace. In our daily conduct and in our political conduct this type of thinking would greatly enrich us. I once again share the sentiments of this House and send my hospitable condolences to his family and relatives. Thank you.

శ్రీ యమ్. వెంకటనారాయణ :— అధ్యక్షా, ప్రత్యక్షంగా సన్నిహిత సంబంధం లేకపోయినా స్వర్గీయులైన శ్రీ మాడపాటి హనుమంతరావుగారి జీవితచరిత్ర చూచాను. వారి ఆదర్శాలు. ఆశయాలతో సన్నిహిత సంబంధం కలిగిన వాడిని కాబట్టి ఇక్కడ మాట్లాడాలని కుతూహలం కలగడం వారి మరణానికి సంతాపం. వారి ఆత్మకు శాంతి

కలుగజేయాలని కోరుటకు నిలబడ్డాను. ముఖ్యంగా శ్రీ హనుమంతరావుతోబాటు ఇక్కడ వెంకటరంగారెడ్డిగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు అక్కడ ప్రకాశంగారు, పట్టాభిగారు వీరంతా తెలుగుజాతిని, మూడుముక్కలుగా విడిపోయినదానిని ఒకటిగాచేసి విశాలాంధ్ర పేరుపెట్టి తెలుగుజాతి సమైక్యతకు కృషి చేసినటువంటి మహానాయకులు. శ్రీ మాడపాటి హనుమంతరావుగారిని గురించి యింతకుముందు మాట్లాడిన మిత్రులు, వారి ఆశయాలు, ఆదర్శాలకోసం పనిచేస్తామని చెప్పడం ముదావహం. కాని శ్రీ లక్ష్మణ్‌గారు యింకొందరు వారు తెలంగాణా ఉద్యమం ప్రారంభించినట్లు, తరువాత హనుమంతరావుగారు సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం బహిరంగంగా స్టేటుమెంటు యిచ్చినా, దానిని అపార్థంతో మాట్లాడటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. స్వర్గీయ హనుమంతరావుగారు స్త్రీజాతి కోసం, స్త్రీవిద్య కోసం, ఆంధ్రజాతి కోసం, విశాలాంధ్ర నిర్మాణం కోసం ఎంతో సేవ చేశారు. ఇంకా అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా గ్రంథాలయోద్యమానికి వారు చేసిన సేవ అపారం. బహుముఖ ప్రజ్ఞాశాలి. గొప్ప న్యాయవాదిగా పేరు గణించినవారు. ఇటీవల తెలంగాణా ఉద్యమం ప్రారంభించిన తరువాతకూడా వారు ఆంధ్రజాతి సమైక్యంగా ఉండాలని ఆశించి బహిరంగంగా ప్రకటనకూడా చేశారు. వారి ఆశయాలతో, ఆదర్శాలతో మనం పూర్తిగా ఏకీభవించి ఆంధ్రజాతి సమైక్యతకోసం, విశాలాంధ్ర కోసం మనం కృషి చేసిననాడే వారి పవిత్ర ఆత్మకు నిజమైన శాంతిని చేకూర్చిన వారం అవుతాము. వారి మరణానికి నేను హృదయపూర్వకంగా సంతాపం తెలుపుతూ, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ పవిత్రమైన వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా గాఢ సంతాపం తెలుపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆంధ్రజాతి జీవితంలో ఒక మహావ్యక్తిని కోల్పోయాము. అయిదారు శతాబ్దాల కాలం పరభాష క్రింద అణిగిపోయిన తెలంగాణా ప్రాంతానికి ఆంధ్ర జ్యోతితో వెలుగుచూపించి అది మహాజ్వాలగా ప్రసరింపజేసిన మహానుభావుడు శ్రీ హనుమంతరావుగారు మనకు యీనాడు లేకుండా పోయారు. శ్రీ మాడపాటి హనుమంతరావుగారు యీనాడు జరుగుతున్న రాజకీయ హడావిడులకు సంబంధించిన మనిషి కాకపోవచ్చును గాని దాదాపు 50 సంవత్సరాలుగా ఆంధ్రజాతి పురోభివృద్ధికి తాబేలునడకతో, దూరదృష్టితో మహోన్నతమైన ఆశయం దృష్టిలో పెట్టుకొని, ఎటువంటి ఆడంబరాలు లేకుండ తన స్థిరమైన సంకల్పంతో ముందుకు వెళ్ళారు. తాను ఉద్యోగిగా చేరినప్పుడు భాష ఏవిధంగా అణగారి పోతోందో చూచి అది విరమించి ఒక ఉద్యమం చేపట్టి ఆంధ్ర గ్రంథాలయోద్యమం తప్పితే ఆనాడు బయటకువెళ్ళే ఉద్యమం లేదని, ఆ ఉద్యమం ఆంధ్ర చైతన్యాన్ని Andhra Renaissance కు తోడ్పడుతుందని ఆశించి ప్రారంభించిన మహానుభావుడు. ఆంధ్ర గ్రంథాలయోద్యమం నడుపుతున్నప్పుడు వారికి ఏ కుఱ్ఱవాడైనా ఉత్తరం వ్రాస్తే మా ఊరిలో గ్రంథాలయం పెట్టుకొంటున్నాము, ఏమి సలహా యిస్తారు అని అడిగితే — అక్కడ ఒక స్పార్క్ పుట్టిందని, తప్పక జ్యోతిలా అవుతుందని, దేదీప్యమానంగా వెలుగుతుందని ఉత్సాహపరిచి సందేశమిచ్చేవారు.

ఒకదిన పత్రిక పెట్టారు. ఎన్నో వ్యాసాలు వ్రాశారు. వారికి నాకు దాదాపు 35 సంవత్సరాల పరిచయం ఉన్నది. ఆయన ఎప్పుడు కనబడినప్పటికీ ఒక విధమైన నిండు కుండ : తొణకని నిండుకుండలా ఉండేవారు. గ్రంధాలయోద్యమం విజ్ఞానపు వెలుగు బాటకు ప్రాతిపదికయై ఆంధ్రజాతి సమైక్యతకు తోడ్పడుతుందని ఆశించి సేవచేశారు. ఆనాడు ఇల్లెందులో ఆంధ్రదేశ గ్రంధాలయ మహాసభ జరిగింది. బూర్గుల రామకృష్ణారావుగారు, చెరుకువాడ నరసింహం పంతులుగారు, ప్రతాపరెడ్డిగారు, వీరంతా వచ్చిన మొట్టమొదటి సమావేశము 1943లో జరిగిన సమావేశము. అప్పటినుండి ఆంధ్ర ఉద్యమాన్ని ఎట్లా నడపాలి అని ఆలోచించారు. కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం ఆంధ్రభాషాభివృద్ధికి ప్రథమ పునాది. ఆంధ్ర మహాసభ దాని రూపం. విశాలాంధ్ర దానియొక్క నిజరూపం. మైనార్టి భాష అయిన ఉర్దూను తెలుగు మాతృభాషగా కల మెజారిటీ ప్రజలమీద రాజభాషగా రుద్దటం న్యాయంకాదని ఆంధ్రభాష రాజభాష కావాలని వారు కోరారు. ఆంధ్రభాషాభివృద్ధికి ఆంధ్ర పాఠశాలలను నడపటమేకాకుండా, దానిలో ఉపాధ్యాయుడు లేకపోతే తానే ఉపాధ్యాయుడుగా, ప్రిన్సిపాల్‌గా. జవానుగా పనిచేసి ఆ సంస్థలయొక్క డబ్బునంతా దాంట్లో దీంట్లో కలపటం కాకుండా, ఐదారు సంస్థలు తన చేతిలో ఉంటే, ఆ ఐదారు సంస్థల డబ్బు పైసలతో సహా లెక్కకట్టి వేరువేరు సంచీలలోపెట్టి యిది యీ సంస్థ డబ్బు, ఇది యీ సంస్థ డబ్బు అని చెప్పి, ఆ సంస్థలన్నిటిని నడిపిన మహోన్నతమైన మనిషిని మనం ఏ రంగంలోచూసినా చూడము. అన్ని రంగాలలో చూసినా అటువంటి వాడు దొరకడు. ప్రజా జీవితములో నాయకుడుగా నిలవకలిగిన వానికి ఇది పునాదిరాయి. వారు నడిపింది వ్యాపార ఉద్యమము. దానికి నాయకత్వం వహించారు. సూర్యాపేటలో ఆంధ్ర ఉద్యమం ప్రారంభించినపుడు అది వ్యాపార ఉద్యమము. ఆ తర్వాత గ్రంధాలయ ఉద్యమము. ఎక్కడ సాంస్కృతిక సభలున్నా, సంగీతకచేరి ఉన్నా, ఉపన్యాసాలు ఉన్నా, ఓపిక లేని పరిస్థితి ఉన్నప్పటికీ, వారు వచ్చి చివరివరకు ఉండేవారు. మీటింగుకువచ్చి మధ్యలో వెళ్ళిపోవటం మంచిదికాదని, చివరివరకు ఉండవలసిన బాధ్యత ఉన్నదని అందరికి చూపించిన మనిషి శ్రీ హనుమంతరావుగారు. ఆయన ఇంటిపేరు "ఆంధ్ర కుటీరము" 1927వ సంవత్సరం తలచుకొన్నప్పుడు వొళ్ళుపులకరిస్తుంది. ఆ పులకరింత ఉద్రూతలూగించేది కాదు. నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నం కావటం, తన జీవితాన్ని దానికి అంకితం చేయటం, శ్రీ మాడపాటి హనుమంతరావుగారి జీవితం, వారు ఆంధ్ర పితామహులుగా ఉన్నారు. వారు కౌన్సిల్ చైర్‌మెన్‌గా ఉండి, కాశీశ్వర రావుగారు అసెంబ్లీ స్పీకర్‌గా ఉండి, వారిద్దరు గవర్నర్‌గారిని తీసుకురావటానికి వెళ్ళినపుడు అందరూ నవ్వుతూ ఉండేవారు, ఒకరికి కన్ను కనుపించదు, ఒకరికి చెవి వినపడదు. ఇద్దరూ మాట్లాడుకొంటూ ఉండేవారు, గవర్నర్‌గారు నడుస్తుంటే దారి సరిచేసుకోవలసిన పరిస్థితి వచ్చేది. విశాలాంధ్ర ఏర్పడగానే, అటువంటి పండు పండిన ఇద్దరు మహనీయులు, ఒకరు కౌన్సిల్ అధ్యక్షులుగా, ఒకరు సభాపతిగా ఉండగలిగిన గౌరవం యువకులకు ముందు లేదని చెబుతున్నాను. ఒకరు వారు వటవృక్షము లాంటివారు అన్నారు. వటవృక్షానికి ఒక వైరుధ్యం ఉంది, ఆ వృక్షం క్రింద ఇంకొక మొక్క, చెట్టు పెరగదు. కాని హనుమంతరావుగారు అనే వటవృక్షం క్రింద పెరిగిన వన్నీ పెద్దచెట్లే. వారు అనేక ఉద్యమాలునడిపి మనకు ఉత్సాహం ఇచ్చారు. ఆంధ్రజ్యోతి

చెప్పినట్లు వారు జీవితంలో కోరినవి రెండు ఉన్నవి. వారు ఉద్దేశించిన విశాలాంధ్ర నిర్మాణం అవటమేకాకుండా, అది చివరివరకు ఉంటుందనే విశ్వాసం మనం కల్పించినప్పుడే మనం వారికి సానుభూతి చూపించినట్లు అవుతుంది. తెలుగును అధికారభాషగా చేసి ఆంధ్రులందరు తెలుగుభాష మనది, అని చెప్పుకోగలిగిన పరిస్థితి కల్పించినప్పుడే వారు ఆంధ్రభాషాభివృద్ధికి చేసిన కృషిని పెంపొందింపజేసిన వారము అవుతాము. అప్పుడే వారిని వటవృక్షమంతవారిని చేసినవారము అవుతాము. దానికి మన ప్రభుత్వం పూనుకోవాలి. అప్పుడే మనం వారి ఎడల నిజమైన ప్రేమ వ్యక్తం చేసినట్లు అవుతుందని మనవిచేస్తూ వారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారు మరణించిన రోజు నేను ఇక్కడ ఉండటం నా మహద్భాగ్యంగా భావిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:- అధ్యక్ష మహాశయా, భారతదేశ సుపుత్రులలో ఒకరు అగు శ్రీ మాడపాటి హనుమంతరావుగారి మరణానికి నా సహచరులతోపాటు నేను సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. నైజాంపాలించే రోజుల్లో ఆంధ్రజాతిని ఐక్యం చేయటం చాలా కష్టమైన సమస్య. ఆ రోజులలో అన్నింటికి వొగ్గి, సర్వము త్యాగముచేసి చిన్నఅంశము దగ్గరనుండి పెద్ద అంశము వరకు కృషిచేసినటువంటి మహానుభావులలో, పాతకాలపు నాయకులలో మాడపాటి హనుమంతరావుగారు ఒకరు. ఆ రోజుల్లో నైజాం యొక్క పాలనక్రింద అణగిపోతున్నవంటి వివిధ భాషా తరగతుల ప్రజలను ఐక్యము చేసినటువంటి మహానుభావులు హనుమంతరావుగారు. రాజకీయాలు ఆ రోజుల్లో కష్టమైనప్పటికి - నిష్కల్మషమైనవి. ఇప్పుడు రాజకీయాలు కొంత మార్పు చెందాయి. రాజకీయాలు - పదవులకోసము, అవకాశవాదంతో లేనటువంటి రోజులు అవి. అటువంటి రోజులలో జీవించి ప్రజలయొక్క హక్కులగురించి, పాలకులచే అణగద్రొక్కబడిన అట్టడుగున ఉన్నటువంటివారి హక్కులనుగురించి పోట్లాడటం మామూలు విషయంకాదు. ఆ రోజుల్లో జీవించి, యీ కాలంలో జీవించటం కష్టమేమో. ఈనాటి యువకులు ఆనాటి పాతకాలాన్ని జ్ఞాపకం తెచ్చుకొని, ఆ మహనీయులు చేసిన సేవను మర్చిపోకుండా వారి ఆశయాలకొరకు కృషిచేయాలి. తాత్కాలిక విషయాలతో మనం మత్తెక్కకూడదు. ఆ విషయాలతో మత్తు ఎక్కితే - మాడపాటి హనుమంతరావుగారి మరణానికి ఏ మాత్రం కన్నీరు కార్చినా, అవి క్రోకడైల్ కన్నీరే అవుతుంది. ఈనాడు మనం బాధ్యతతో ప్రవర్తించవలసిన రోజులు. వారి జీవితంనుండి గుణపాఠాలు నేర్చుకోవాలి. వారు ఆశించిన ఆశయాలకు మనం కృషిచేసినప్పుడే వారియెడల ప్రేమ కనపర్చినవారము అవుతాము. మనమందరం ఐక్యంగా నిష్కల్మషంగా రాబోయే తరానికి ఆదర్శంగా జీవించాలని చెప్పిన మహనీయులు వారు ఉద్దేశించిన ఐక్యతను ఆ మూలసూత్రాన్ని బ్రతికిఉన్న ఆంధ్ర పుత్రుడు మర్చిపోయినట్లయితే హనుమంతరావుగారియెడల ప్రేమ కనపర్చినవారు కాకపోతారు. ఉత్తమ లక్ష్యంతో, నిష్కల్మషమైన హృదయంతో ప్రజలయొక్క దారిద్ర్యమును ప్రజలయొక్క కష్టాలను పోగొట్టటానకి, ప్రజలయొక్క ఐక్యతను కాపాడటానికి మనం కృషిచేయాలి.

ఈ దృష్టితో నా విచారాన్ని శ్రీ మాడపాటి హనుమంతరావుగారి మరణం ఎడల ప్రకటిస్తున్నాను. వయస్సు క్రూరమైనటువంటిది. కాలం కూడ క్రూరం అయినటు

వంటిది. అనుభవం, వారియొక్క కృషి, అది ఆశజ్యోతితో కూడుకొన్నటువంటిది. ఈ రోజులలో తిరిగి పుట్టువి అనేటటువంటిది ఉండేటట్లయితే యిటువంటి మహనీయులు తిరిగి పుట్టి అజ్ఞానాన్ని పారద్రోలి, ఐక్యత గురించి కృషిచేసేటట్లు పాటుపడతారని ఆశిస్తున్నాను. మనం తిరిగి పుడతామనే విశ్వాసం నాకులేదు. పుట్టినటువంటి వారిపైన మహత్తర బాధ్యతయున్నది. పుట్టినటువంటి వారు స్థిరంగా జీవించరు. పుట్టినటువంటి వారియొక్క స్థిరత్వం నిజాన్ని వాస్తవాన్ని గురించి కృషిచేయడంలో ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందరో మహనీయులు పుట్టి గతించేటప్పుడు నిజాన్ని మరచిపోవద్దు, తాత్కాలికమైన అవకాశ వాదంలో కొట్టుకొనిపోవద్దు వాస్తవాన్ని మరచిపోవద్దని చెప్పి మరణించినారని, ఆయన కుటుంబానికి లీడర్ ఆఫ్ ది హౌస్ తెచ్చినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా హృదయ పూర్వక సానుభూతి తెలియపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రామస్వామి:- అధ్యక్ష మహాశయా? గౌరవనీయులు, మహనీయులు, శ్రీ మాడపాటి హనుమంతరావుగారు హిందూజాతిలో పుట్టాడుగాని, అతడు హిందువు కాడు. మానవులలో ఒకరు. ఆయన తనయింట్లో సభలుపెట్టి ఆ కాలంలో నన్ను పిలిపించి, ఆంతరంగ సభలుగా పెట్టి నాతో మాట్లాడించేవారు. అతడు మానవుడు అనేటటువంటి పదం వాడేటందుకు కారణం ఏమిటంటే—

జనులారా, జనన మరణములను తొలగద్రోయజాలు
లక్షణయుతమై వినువారికి కనువారికి తన లావు
ఎఱిగించు దీనిని తప్పక వింటే. అప్పుడే వారలు
ఎప్పుడు గంటే, కనుక వినబుద్ధి అయితే వినుడీ.

అనేటటువంటి భావాలు కలిగినటువంటి మహనీయుడు అతని దృష్టిలో ఈ జాతి ఆ జాతి, ఆ మతం, ఈ మతం అనేటటువంటిది లేకుండినది. ప్రత్యేకంగా నేను వారిని ఎరుగుదును. 1912 వ సంవత్సరంలో ఆయన యింటిలో నన్ను పిలిపించి, రామస్వామి, ఈ జాతులన్నీ ఈ విధంగా పడిపోయినాయి. మానవులలో సుఖంలేదు. కాంగ్రెస్ గొప్పగా పనిచేస్తున్నది. మనకు మానవత్వం రావలెనని భావంతో ఆయన ప్రబోధించేవాడు. ఆ కాలంలో యిక్కడ ఉర్దుకు ఎక్కువ ప్రాముఖ్యం ఉండినది. ఆంధ్రులందరు వకీలుగా పనిచేసేటప్పుడు, యిప్పుడుకూడ డిప్యూటి ఛిఫ్ మినిష్టర్ గారు షేర్వాణి వదలలేదు. ఆ కాలంలో అందరు షేర్వాణి, ఊలు టోపిలు వేసుకునే వారు. ఆయన దృష్టిలో మానవులందరు ఒక్కటే అనే భావం కలిగినవాడు. నాకంటె ముందు, కీ. శే, భాగ్యరెడ్డివర్మగారిని లేపినారు. కొత్వాలు వెంకట రామారెడ్డిగారితో కలిసి రెడ్డి హాస్టల్ స్థాపించినాడు. ఇక్కడ ఆంధ్ర విద్యాలయాలు యివన్నీచూస్తూ రామస్వామి, తెలుగు జాతివారు కండ్లు తెరవాలి, మనం లైబ్రరి మూవ్‌మెంట్ స్టార్ట్ చేద్దామని కీ. శే. పూజ్యులు వామన్ నాయక్‌గారు, హైకోర్టు జడ్జి కేశవరావు గారు, కర్ణాటికులు, ఆంధ్రులు వాళ్ళందరు కలిసి విద్యాశాఖలో ప్రచారం చేసుకొనేటందుకు నన్ను వెంబడి వేసుకొన్నారు. తెలంగాణ అంతా పూర్తిగా తిరిగినాము. మానవజాతి లేవాలి, క్రైస్తవులు లేవాలి, హిందువులు లేవాలి, మహమ్మదీయులు లేవాలి, అనే భావం కాదు, మానవులు లేవాలి, మానవ కళ్యాణం జరగవలె. దేశ

కళ్యాణం జరగవలె అనే భావం కలిగినవారు. ఆ మహనీయుడు నా బోటి పతితుడిని లేపి 1912వ సంవత్సరంలో సునీతి బాల సమాజం అని త్రాగుబోతువారి పిల్లల అందరిని లేవదీసి సమాజం ఏర్పరచినారు. అది మొదలు కలిసి పని చేస్తున్నాము. ఒక వేళ ఆయన తెలంగాణ వాడు అయి ఉండి ఆంధ్రుడు కాకపోయి ఉంటే తెలంగాణ మూవ్‌మెంటే లేకుండునేమో, ఆనాడు మానవత్వం నేర్పించినారు. ఎవరు పడిపోయినారో వాళ్ళను మొదట లేపాలనే భావం కలిగినవాడు. ఆ భావంతో మమ్ములను లేవదిసిన మహానుభావుడు, వారి చరిత్ర వారి ఉద్దేశ్యాలు అపారమైన ఉద్దేశ్యాలు, తన శాంతి, శమదమాది గుణాలచేత నడిచే మహనీయుడు. చాల లోతైన మనిషి, బైటికి రాకపోయినాడు. మహారాష్ట్రీలు, కర్ణాటకులు వారి ప్రాంతాలకు చేరిపోయినారు. ఆ నాడు వారితో నా భావం వెల్లడించినాను. నీవు ఆంధ్రులకు విరుద్ధంగా ఉంచినావు. ఏమి అని అన్నారు. తెలంగాణా వాడనై పుట్టి ఆంధ్రులతో కలపవద్దు అని ఎందుకు అంటున్నావు అన్నారు. నేను అప్పుడు చెప్పాను. ఆంధ్రులు గొప్ప వారు. మహాత్ముని చేత పొగడ్తలు పొందినవారు. ఇంగ్లీషులో ప్రవీణులు. రాజకీయం ఎటిగిన వారు. ఇక్కడ ఉర్దు తప్ప యితర భాషరాదు. వారు యిక్కడికి వచ్చినట్లయితేనే వాళ్ళ బిడ్డలు అంతా ఇంగ్లీషులో ప్రాముఖ్యం వహించినవారు. ఇక్కడ యింగ్లీషు రాజ్యం పాలన చేసేటప్పుడు వారి బిడ్డలు యిక్కడ చదువుకోడానికి టీచర్లను వాళ్ళందరిని అక్కడనుంచి యిక్కడికి తేవలని యుంటుంది. అప్పుడు డామినేట్ చేసినారనే మాట వస్తుంది. కయ్యములు పుడుతాయి. తెలంగాణాలో పనికి రాదు. 10, 12 సంవత్సరములు ఆపవలె. వాళ్ళను లేవదీయాలి. పెద్దన్న తమ్ముడు యిద్దరు కూడ లేస్తే, నెహ్రూగారు, ఆయన ప్రభుత్వము నుంచి ఈ రెండింటిని లేపినట్లయితే పడిపోయిన ఈ శాఖలన్నీ లేస్తాయి. అందరు ఏకం అయిపోతారు, అని చెప్పినాను. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు అన మాట లేకుండా మానవత్వం తెచ్చి రక్షించవలెననేది శ్రీ మాడపాటి హనుమంతరావుగారి భావం. ఆ భావాల ప్రకారమే నేను యిక్కడ మాట్లాడినాను. ఇక్కడ కూర్చున్నటువంటి మహనీయులు ఆ భావం తెచ్చుకొన్నట్లయితే యిక్కడ కక్షలు లేవు. పార్టీలులేవు, గ్రూపులు లేవు, మన దేశం యున్నది. మానవులు ఉన్నారు. దేశ, మానవ కళ్యాణం కొరకు మన మందరం పని చేయవలసి యుంటుంది. అది శ్రీ మాడపాటి హనుమంతరావుగారి ముఖ్యోద్దేశ్యం. ఊరికే వారిని పొగడడము వలన ప్రయోజనము లేదు. వారి భావాలను మనం ఎదురుగా పెట్టుకుని వాటిని మన నిత్యజీవితములో అమలు పెట్టడము వలన ప్రయోజనము వుంటుంది. శ్రీ రామచంద్రులవారి విగ్రహము ముందు టెంకాయలు కొట్టడం వలన ప్రయోజనములేదు; వారి భావములను మనం ఆచరిస్తే దానివలన ప్రయోజనం వుంటుంది. కాని, యీనాడు దేవతలైన మన పూర్వీకులకు పూజలు చేస్తున్నాం తప్ప, వారి భావాలను మాత్రం వదిలేశాము. కాబట్టి, మాడపాటి హనుమంతరావుగారి భావాలను మనకు ఎదురుగా పెట్టుకుని నిత్యజీవితములో వాటిని మనం అనుసరించినట్లయితే, దానివలన దేశ కల్యాణం, తద్వారా మానవ కల్యాణం కూడా జరుగుతుందని మనవి జేస్తున్నాను. అప్పుడు ఆయన నన్ను లేవదీసినారు; నాకంటే ముందు భాగ్యరెడ్డివర్మగారిని లేవదీసినారు; ఆ తరువాత నన్ను లేవదీసినారు. ఈ విధముగా, చిన్నతనమునుండి

యిటువంటి ఉద్దేశ్యములను నేర్పించిన మహనీయుడాయన. ఆయన ఏ కులానికీ, మతానికీ, భాషకు చెందినవాడు కాదు. ఆయన హిందువుడు కాదు, క్రైస్తవుడు కాదు, ఆయన మానవుడు. ఆయన ప్రవచించిన విశాలభావములను ఆచరణలో మనము అనుసరించివుంటే యీనాడు మనం పూర్ణశాంతిలో వుండేవారము. అది మనం చేయవలసినది; పదవీ వ్యామోహం కాదు; దేశ కాల పరిస్థితులను అనుసరించి మానవ కల్యాణమే ధ్యేయం కావాలి, పదవీ వ్యామోహముచేత అల్లకల్లోలమై, చిక్కులపాలై ఒకరినొకరం నిందించుకునే పరిస్థితికి దిగజారి దేశకల్యాణానికి అడ్డమువచ్చిన వారం అవుతున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానమును బల పరుస్తూ మాట్లాడుతున్న మీ అందరికీ, మీ అందరి చరణములకూ నమస్కరిస్తూ మాడ పాటి హనుమంతరావుగారు మానవులు, మానవులు, మానవులు అని చెబుతూ, పతితు లైనవారిని, అట్టడుగున వున్నటువంటివారిని పైకి తీసుకురావడానికి అహర్నిశలూ ప్రయత్నించిన ఆ మహానుభావుడు ప్రవచించిన భావములను ఆచరణలోనికి తీసుకు వచ్చి, సర్వదేశాలకూ మంగళప్రదమైన యీ హిందూస్థానమును సుసంపన్నం చేయ వలసినదిగా కోరుతూ, యీ తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తూ యింత టితో నేను విరమిస్తున్నాను.

శ్రీ పానుగంటి పిచ్చయ్య :— అధ్యక్షా, పూజ్యులు, పరలోకగతులైన మాడ పాటి హనుమంతరావు పంతులుగారు, స్వామీజీ, కేశవరావుగారి- వారందరి దర్శనం చేసుకునే భాగ్యం చాలకాలమునుండి మాకు కలిగినది. దుగ్గిరాలవారు రామదండు ఏవిధంగానయితే తీసినారో, వీరుకూడా నైజాం పరిపాలనకు వ్యతిరేకముగా అటు వంటి ఉద్యమములనే నడిపినటువంటి వారు. గ్రంథాలయోద్యమమువంటి ఉద్యమము లను తీసి నైజాం నిరంకుశ పరిపాలనను అణచడానికి కృషిచేసిన మహావ్యక్తి హను మంతరావుగారు. వారి గొప్పతనమును గూర్చి చాలామంది చాలా విషయములను చెప్పినారు. వారు చనిపోక ముందు, రెండు నెలలముందు, వారికి జబ్బుగా వున్న దని అంటే, నేను వారి దర్శనం చేసుకొనడానికని వారి యింటికి వెళ్ళాను. అప్పుడు వారు నాతో, ఏమిటిది ? యీ బస్సులు తగులబెట్టడమేమిటి ; కొంపలు లూటీలు చేయడమేమిటి ; యీ అరాచకమంతా మీ దగ్గరనుంచే ప్రారంభమైనదటగదా, నీకే మైనా తెలుసా ? అని అడిగారు. అప్పుడు నేను వారికి మావద్ద జరిగిన విషయం చెప్పాను. అక్కడవున్నటువంటి పవర్ హౌస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నేను రెండు రోజులు సత్యాగ్రహం చేశాను; ఆ ఉద్యోగాల విషయం పరిష్కారమై నది. ఈ పద్ధతి చాలా మంచిగావున్నదని, బ్రహ్మానందరెడ్డిగారు తీసివేసిన వ్యక్తులు కొంతమంది దానిని తీసుకుని- 'ప్రత్యేక తెలంగాణా మూవ్ మెంట్' అనే భావంతో, బస్సులు తగులబెట్టడం. కొంపలు తగులబెట్టడం మొదలైన పనులు మొదలు బెట్టారు. నేను సత్యాగ్రహం చేసాను, అంతేగాని, యీ తగులబెట్టడం కార్యక్రమంలో నాకేమీ భాగం లేదని వారికి మనవిజేసాను. ఇది మానవత్వంతో కూడిన పని కాదు. దేశానికి చాలా అరిష్టదాయకమైన పనిచేస్తున్నారు; ఇది మంచిది కాదు అని చాలా బాధపడ్డారు. ఇప్పటికే దేశంయొక్క సంపద, 70, 80 కోట్ల వరకు నాశనమై పోయింది. బ్రహ్మానందరెడ్డిగారు పదవులనుండి తీసివేసిన

వారంతా, పదవులు యివ్వలేదని యీ విధంగా చేస్తున్నారు; పదవులలోనుండి తీసి వేసినవారంతా యిదే విధంగా మూవ్‌మెంట్స్ తీస్తున్నారా? ఇలాంటి మూవ్‌మెంట్స్ తీయడం మంచిదికాదు. మంచి పని చెయ్యాలి. ఇది మానవత్వానికి చెందిన పని కాదు. శక్తి గలిగినవారు, మూవ్‌మెంట్ తీస్తే గెలుచుకుంటామనే భావం గలిగినవారు తీసిన మూవ్‌మెంటుతో మాకు సంబంధంలేదు. మేము తీసినది ఉద్యోగాలకు సంబంధించి అక్కడవున్న సమస్యల పరిష్కారానికై చేసినది. ఆ సమస్యలు పరిష్కారమైనవి. కాని, గబగబా ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తీసి, దేశాన్ని నాశనం చేసే పద్ధతి మంచిదికాదు, దీనితో నాకేమీ సంబంధంలేదు, అని వారికి చెప్పాను. వారితో క్షమాపణ కోరుకున్నాను. వారు మహనీయులు, పుట్టుతూనే వుంటారు చాలామంది. రావణాసురుడు పుట్టాడు, చెడ్డ పనులు చేసి చచ్చాడు; రామచంద్రుడు పుట్టాడు, మంచి పనులు చేసి చనిపోయినాడు. పుడుతూనే వుంటారు, గిడుతూనే వుంటారు, కాని వారు చేసిన ఆదర్శప్రాయమైన పనులు మాత్రం నిలిచి వుంటాయి. కాకివలె వెయ్యేళ్ళు బ్రతకడంవలన ప్రయోజనంలేదు; మనిషిగా బ్రతికి మంచి పనులు చేయాలి. మహనీయుల అడుగుజాడలలో నడిచి, ప్రజలకు ఆదర్శప్రాయులుగా మంచి పనులు చేయడం అవసరమని మనవిజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారు చనిపోయినా, వారి శరీరం మారిందేగాని, వారి ఆత్మ తిరిగి మరొక మంచి శరీరంలోకి ప్రవేశించి సుస్థిరమైన మార్గములో ప్రజలను నడిపిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, పూజ్యులు మాడపాటి హనుమంతరావు పంతులుగారి మరణానికి మన ఆంధ్రప్రదేశేగాక, భారతదేశ మొత్తం దుఃఖాక్రాంతమవుతుంది. వారు మహానుభావులు, యుగ పురుషులలో యుగపురుషుడు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, ప్రప్రథమంగా వారు కౌన్సిల్ చైర్మన్ కావడం, వారితో యింకా ఎక్కువ పరిచయం కావడం జరిగింది. వారిరూంలో కూర్చున్నప్పుడు, వారితో మాట్లాడుతున్నప్పుడు వారు మాట్లాడే ప్రతి ఒక్క మాట కూడా ఎంతో గొప్ప ఘనతతోను, ఆదర్శపూరితమైన భావాలతోను కూడివుండేది. వారితోకలిసి మాట్లాడితే మంచి భావాలు కలుగుతాయి అనే వుద్దేశ్యం నాకు హృదయహర్షకంగా వుండేది. అలాంటి మహానుభావులు యీ రోజున పరలోకగతులయ్యారు. నాకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు వారిగూర్చి అనేక విషయాలు చెప్పారు, నేను కోరేదేమంటే- వారి తాలూకు జీవిత చరిత్ర అంతా- ప్రాథమిక విద్య నుంచి అన్ని పుస్తకాలలో కూడా ఏర్పాటు చేసి, భావిభారత పౌరులను తీర్చి దిద్దానికి వీలుగా ప్రభుత్వం అలాంటి చరిత్రను ఏర్పాటుచేసి, భావిభారత పౌరులను తీర్చిదిద్ది, తద్వారా దేశ సౌభాగ్యాన్ని, సంపదను పెంపొందించుకొనడానికి తోడ్పడతారని నేను ఆశిస్తున్నాను.

వారియొక్క ఆదర్శాలు, వారియొక్క పేరు చిరస్థాయిగా నిలిచివుండేందుకుగాను వారి శిలావిగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సభా నాయకులు పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఆంధ్రప్రదేశ్‌లో గల హరిజన, గిరిజన యితర పేదవర్గాలందరి తరపున కూడా వారి ఆత్మకు శాంతి కలగా

లని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయాలని కోరుతున్నాను. హరిజనులకూ, గిరిజనులకూ- వారికి ప్రత్యేకమైన కులాలు లెవు. హనుమంతరావుగారికి అస్పృశ్యత అనేభావం సూదిమోపినంతగా కూడా లేదు. మరొకసారి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను,

Mr. DEPUTY SPEAKER : I rise to associate myself with the motion moved by the Leader of the House. I also share the sentiments expressed by members on the demise of Shri Madapati Hanumantharao Pantulu.

I had the good fortune of association with him from the very beginning in the field of educational, social, political and religious institutions. He worked not only for the uplift of mankind and advancement of the Telugu speaking people but also for the cause of Maharastrians, Kannadigas, Muslims and Christians who lived in the former Hyderabad and made us feel that he was the torch bearer for all of us. Dr. Keskar had established a school known as Excelsior School here in which there were two media-Marathi and Telugu. Sri Madapati Hanumantha Rao Panthulu was the Secretary of the Institution and Raja Bahadur Venktarama Reddy was the President and I was an Executive Member. I know what sentiments he had then. He wanted to see that Maharastrians also got equal opportunities in the former Hyderabad State. In any educational conference, if any resolutions were to be moved, Sri Lakshmanarao garu, who was the pilot in those days for the movement of free and compulsory education, used to give us the lead along with Sri Madapati Hanumantharao Pantulu. Sri Madapati Hanumantharao and Sri Lakshmanarao Garu could not be separated. Both of them together worked for humanity at large and for the inhabitants of the former Hyderabad State in particular. He was a man born great and made himself great. He belongs to the galaxy of leaders and great people who are born great They will be ever green in our memory. He was a man of dynamic nature - socially, politically and educationally. In the history of tomorrow, when it is written, Sri Madapati Hanumantharao's name will find a prominent place.

As has been stated by the Leader of the House, he has lived a full fife. Let us follow his example of service to humanity, service to mankind and let us cherish his memory by working for the institutions which he has created and served.

With these sentiments I join all the members in their prayer that his Soul may rest in peace and may God give the bereaved members of his family the strength to bear the loss.

I would request you to stand in silence for two minutes in memory of the late Sri Madapati Hanumantharao Panthulu.

The Question is:—

> "This House places on record its deep sense of sorrow at the demise of Sri Madapati Hanumantha Rao, former Chairman of the Andhra Predesh

Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

(The House then adjourned till half-past-Eight of the Clock on Friday, the 27th November. 1970)

-(o)—